
Cover Page

**INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH**
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
**PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL**
**(Fulfilled Suggests Parameters of UGC by IJMER)**
**Volume:15, Issue:3(2), March 2026**
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# రాయలసీమ – చారిత్రకత

**పత్ర సమర్పణ**
**డా॥సముద్రాల ప్రిస్కిల్ల**
తెలుగుశాఖ
ప్రభుత్వ కళాశాల
రాజమండ్రి, 533103
Cell : 7075091195
email id : priskilla.samudrala@gmail.com

**ఉపోద్ఘాతం :**

క్రీస్తుకు పూర్వం నుండి రాయలసీమ చరిత్ర కన్పిస్తుంది. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వై.ఎస్.ఆర్ జిల్లా, తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు జిల్లాలను కలిపి రాయలసీమ అని పిలుస్తున్నాము. కడప, కర్నూలు, తిరుపతి పెద్ద నగరాలుగా పేరుపొందాయి. మౌర్య పాలకుడైన అశోకుని నుండి రాయలసీమ చరిత్ర శాసనాధారంగా కన్పిస్తుంది.

**రాయలసీమ ప్రాంతం – చారిత్రకత :**

ఎర్రగుడి శాసనం, రాజుల మందగిరి శాసనాల్లో క్రీ.పూ 224 – 236 కాలంలో అశోకుని పాలనలో కడప జిల్లా ఉండేదని తెలుస్తుంది. శాతవాహనుల కాలంలో "నాసిక్ శాసనం" ప్రకారం "ములికినాడు"గా కడప జిల్లాకు పేరుందనీ, మూలక రాజుగా గౌతమీపుత్ర శాతకర్ణిని అభివర్ణించినట్టుగా, కడపను పరిపాలించాడనీ తెలుస్తుంది.

ఇక్ష్వాకుల కాలంలో కడపప్రాంతం "హిరణ్య రాష్ట్రం" గా పేరు పొందింది. పురుషదత్తుని శాసనంలో హిరణ్యరాష్ట్ర రాజైన ఇక్ష్వాకుల రాజుకి మహాతలవర, మహాసేనాపతి, వశిష్ఠపుత్ర "చలికిరిమ్మన" అన్నపేరు కన్పిస్తుంది. ఈ రాజు కడప రాజుగా పేరొందాడు. చోళుల పాలనా కాలంలో మొదటి రామరాజు కాలంలో కొడపను "ఇనగల్లూరు" నాడుగా పిలవడం పరిపాటి అయింది. కళ్యాణి చాళుక్యుల కాలంలో జయసింహ చాళుక్యుడు మొటి రాజేంద్ర చోళునితో యుద్ధం చేసిన తరువాత మొదటి రాజేంద్రచోళుని సేనాని చాళుక్యరాజుని అనంతపురం ప్రాంతమంతా నడిపించిన చరిత్ర కన్పిస్తుంది.

"కంబదూరు" శాసనం ప్రకారం మొదటి గాంగమల్లునితో గాంగరాజు రాష్ట్రకూటరాజైన అమోఘవర్షుని ఎదిరించాడు. రాష్ట్రకూటులు అనంతపురం ప్రాంతాన్ని పాలించారు. క్రీ.శ.1320 నాటికి హొయసాలులు కాలంలో మూడవ బల్లాలుడు పెనుగొండను జయించాడు. వైదుంబుల రాజులు కూడా అనంతపుర ప్రాంతాన్ని తూర్పు భాగం పాలించారు.

విజయనగరాజుల పాలనలో క్రీ.శ. 1336 – 1646 వరకు పాలించిన కాలంలో మొదటి రాజధానిగా విజయనగరం (బళ్ళారిజిల్లా), రెండవ రాజధానిగా పెనుగొండ (అనంతపురం జిల్లా) లున్నాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(2), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

హరిహరరాయులు, బుక్కరాయులు కడపను ఆక్రమించారు. శ్రీకృష్ణ దేవరాయలు కాలంలో గండికోట సీమలో కోగటంను అల్లసాని పెద్దనకు దానం ఇచ్చారు. భాస్కర భద్రుడు క్రీ.శ.1369లో పోరుమామిళ్ళ అనంతసాగర చెరువుని నిర్మించాడు.

మొఘలుల కాలంలో కడప సైనికులకు తిండి, సరుకులు, నూనె అందించే కేంద్రంగా కడప జిల్లా ఉంది. హైదరాబాదుని కేంద్రంగా ఏర్పరచుకున్న నిజాం సుల్తానులు కడపను బ్రిటీషువారికి ఇవ్వడంతో దత్తమండలం అని పేరు పొందింది. 1928లో చిలుకూరి నారాయణ రావు "రాయలసీమ" అని పేరు మొదటి సారిగా పెట్టినప్పటి నుండి ఈ ప్రాంతాలన్నీ కలిపి రాయలసీమగా ప్రసిద్ధిపొందాయి.

ఈవిధంగా అశోకుని కాలం నుండి శాతవాహనులు, పల్లవులు, బాదామీ చాళుక్యులు, రేనాటి చోళులు, బాణులు, వైదుంబులు, చోళులు, కాకతీయులు, విజయనగర రాజులు, కుతుబ్షాహీలు, హైదరాలి, టిప్పు సుల్తానులు, ఆసఫ్ జాహీలు, మొఘలులు, ఆంగ్లేయులు పాలనలో రాయలసీమ చారిత్రక వాస్తవికతను రూపొందించినట్లు శాసనాల ఆధారంతో కూడా గమనించొచ్చు.

**రాయలసీమ పాంత్రాలు – ప్రసిద్ధి :**

రాయలసీమలో ఉన్న అనేక ప్రాంతాలకు చారిత్రకంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రసిద్ధి ఉంది.

తిరుపతికి కలియుగ వైకుంఠం అనిపేరు. కలియుగ కాలంలో కష్టాలనుండి మానవాళిని రక్షించేందుకు భగవంతుడు ప్రత్యక్షం అయ్యాడన్న మాట ప్రతీతి. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి నంద్యాల జిల్లాలో శ్రీశైల పవిత్ర క్షేత్రంగా ఉంది. ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి, పెమ్మసాని, విజయనగర రాజులు ఎందరో సేవలు చేశారు. క్రీ.శ. 6వ శతాబ్దములో మైసూరులో కదంబరాజుల తాల్లుండి శాసనంలో "శ్రీశైలం" పేరు మొదటిగా కన్పిస్తుంది. పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో దక్షిణకైలాసం అని శ్రీశైలాన్ని కీర్తించాడు.

నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలంలో ఆహోబిలం ఒక గ్రామం. 1930లో కాశీయాత్రా రచన చేసిన ఏనుగుల వీరాస్వామి అహోబిలాన్ని వివరించాడు. హిరణ్యకసిపుని చంపేందుకు ప్రహ్లాదుని రక్షించేందుకు స్థంభం నుండి నరసింహుడు ఉద్భవించిన స్థలం ఇదేనని ప్రతీతి. బ్రహ్మాండ పురాణములోని అధ్యాయాలు 1046 శ్లోకాలు అహోబిలం గురించి ఉన్నాయి.

శ్రీకాళహస్తి తిరుపతి జిల్లాలో ఒక మండలం. శైవమత పుణ్యక్షేత్రం. క్రీ.పూ 5వ శతాబ్దినాటి నక్కరన్ అనే తమిళకవి తన రచనలో ప్రస్తావించాడు. సంబందర్, అప్పన్, మాణిక్యవాసగన్ శ్రీకాళాస్తి గురించి సందర్శించడం జరిగింది. పల్లవులు, చోళులు, విజయనగర రాజులు మొదదలయినవారు కొండరాళ్ళపై శిల్పాలు చెక్కడం, ఆలయ నిర్మాణం చేయడం, ప్రాకారాలు కట్టియడం వంటి కార్యక్రమాలు ఈ శ్రీకాళహస్తిలో చేయడం జరిగింది.

ఒంటి మిట్ట కడపజిల్లాలో ఉంది. ఇందులో కోదండం రామాలయం పర్యాటక కేంద్రం. తొలి తెలుగుయాత్ర చరిత్ర "కాశీయాత్ర" చరిత్రలో అత్తిరాల నుండి భాకరాపేట వెళ్ళే మార్గంలో ఒంటిమిట్ట ఉందని, ఆనాటి (1830) గ్రామ స్థితిగతులు, ఒంటిమిట్టలో ఆనాటికి నాల్గుపక్కల కొండల మధ్య పెద్ద

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(2), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చెరువు, చెరువు మీద నడిచే బాట ఉందనీ గ్రామంలో యాత్రికులకు నిలయం ఉందని ఏనుగుల వీరాస్వామి ప్రస్తావించారు.

కడపలోని "పుష్పగిరిని" దక్షిణకాశి అంటారు. ఆంధ్రప్రదేశ్‌లో శంకరాచార్యుని మఠం ఇక్కడ మాత్రమే కన్పిస్తుంది. పుష్పగిరికి పాపఘ్ని, కుముదవతి, వల్కల, మాండవి నదులుండుట వల్ల పంచనదీక్షేత్రం అనే పేరు ఉంది. తాళ్ళపాక రాజం పేటకు దగ్గరలో ఉంది. పద కవితా పితామహుడు అన్నమయ్య జన్మ స్థలము. 1982లో అన్నమయ్య ఆరాధ్యమందిరం కూడా ఏర్పడింది. తాళ్ళపాకలోనే, సుదర్శన్ చక్రం ఇక్కడ ప్రసిద్ధిగాంచింది.

తాడిపత్రిని మొదట టెంకణదేశంగా తర్వాత పెన్నబడి సీమ తర్వాత గండికోటసీమగా పిలవబడి చివరికి తాడిపత్రి అయింది. ఇది విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగం. 1350లో నారాయణభట్టు అనే బ్రాహ్మణుడు విద్యారణ్య స్వామి ఆజ్ఞమేరకు ఇక్కడ నివాసం ఏర్పరుచుకున్నట్లు చెప్పబడింది.

ఈ విధంగా గండికోట, సిద్ధవటం పెద్దదర్గా, కడప, తాళ్ళపాక, నందలూరు, ఒంటిమిట్ట, పొలతల, పుష్పగిరి, యర్రగుంటకోట, అహోబిలం, కొండా రెడ్డిబురుజు, బెలూంగుహలు, శ్రీశైలం, మహానంది, యాగల్లు, మంత్రాలయం, పెనుగొండ, కసాపురం, పుట్టపర్తి, తిరుమల, చంద్రగిరి కోట, గుర్రం కొండ, శ్రీకాళాస్తి, కాణిపాకం, హార్సిలీ హిల్స్, తలకోన వంటి సుప్రసిద్ధ ప్రాంతాలు చారిత్రకంగా భౌగోళికంగా రాయలసీమ ప్రాంత ఆస్తిత్వాన్ని, చారిత్రకతనూ అందిస్తున్నాయి.

**రాయలసీమ – సాహిత్యం :** ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకూ, విమర్శనుండి నాటకం, కథలు, కవితలు, నవలలు, వ్యాసాలు, యాత్రాచరిత్రలు, మొదలైన ప్రక్రియలతో రాయలసీమ సాహిత్యం నానాటికి వర్ధిల్లుతుంది.

**రాయలసీమ రచయితలు చరిత్ర :**

12వ శతాబ్దంకి చెందిన నన్నెచోడుడు కడప జిల్లా నుండి వచ్చిన తొలికవి. కావ్యమార్గం ప్రారంభించి "కుమారసంభవం" కావ్యం రచించాడు. ఇందులో 64 విద్యలు, అష్టాదశ వర్ణనలు ఉండాలని చెప్పాడు. ప్రజలభాషకు కావ్యగౌరవం కల్పించాడు. విజయ నగరరాజుల తొలికవి, 14వ శతాబ్దంకి చెందిన వాడు నాచనసోమన. 15వ శతాబ్దంకి చెందిన తాళ్లపాక అన్నమాచార్యులు తొలిసంకీర్తనాచార్యుడు. అటు భక్తికీ, ఇటు సామాజిక అంశాలకు పెద్ద పీట వేశాడు.

శ్రీకృష్ణదేవరాయల కాలంలో 16వ శతాబ్దంలో అష్టదిగ్గజ కవులలో ఐదు మంది రాయలసీమ ప్రాంతవాసులే. మనుచరిత్ర రచించిన, ఆంధ్రకవితా పితామహుడైన అల్లసానిపెద్దన సోమందేపల్లికి చెందినవాడు. ఇది అనంతపురం జిల్లాలో భాగం. పారిజాతాపహరణం రచించిన నందితిమ్మన అనంతపుర పరిసరప్రాంతవాసి. శ్రీకృష్ణదేవరాయలు భార్య తిరుమలా దేవి రాజ్యంలో నివసించాడు. శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం రాసిన ధూర్జటి పొత్తపిసీమలోని అనగా ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యుడు. సుగ్రీవ విజయం యక్షగానం రాసిన కందుకూరి రుద్రకవి కందుకూరు ప్రాంత వాసి. కందుకూరు, మార్కాపురం రాయలసీమలో భాగమే. తర్వాత ప్రకాశం జిల్లాలో కలిశాయి. రామాభ్యుదయం రాసిన అయ్యలరాజు రామభద్రుడు కడప జిల్లా వాసి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(2), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వేమన, వీరబ్రహ్మేంద్రస్వామి కడప జిల్లా నుండి, జిడ్డు కృష్ణమూర్తి, కట్టమంచి రామలింగారెడ్డి చిత్తూరు జిల్లా నుండి వచ్చారు. తరిగొండ వెంగమాంబ తిరుపతి దగ్గర్లో తరిగొండకు చెందింది. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అనంతపురం వాసి. వీరే కాకుండా దరిదాపుగా 141 మంది రచయితలు, రచయిత్రులు రాయలసీమ వాసులేనని కల్లూరు అహోబలరావు రాసిన "రాయలసీమ రచయితల చరిత్ర' గ్రంథం ద్వారా తేల్చి చెప్పారు.

**ఆధారాలు :**

1. రాయలసీమ రచయితల చరిత్ర : కల్లూరు అహోబిలరావు.
2. అనంతపురం జిల్లా ఏర్పాటు, సమగ్రచరిత్ర ANSF
3. ఆంధ్రప్రదేశ్ ఒక ప్రాంతం రాయలసీమ
4. రాయలసీమ సాహిత్యం, ప్రఖ్యాతవ్యక్తులు : తవ్వాఓబుల్ రెడ్డి - సంపాదకుడు
5. మా రాయలసీమతో ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ
6. రాయలసీమలో ఆధునిక సాహిత్యం - సామాజిక సాంస్కృతిక విశ్లేషణ, వల్లంపాటి వెంకటసుబ్బారావు.
7. Emperors of Vijayanagara empire dinasty of Sree Ranga Devarayalu శ్రీరంగరాజుల గోపీనాథ్ రాయల్ - 2017